కథ

**"సరిగ్గ చూశావట్రా" ఎంతో ఓపికగా, జాగ్రత్తగా కుట్టు లోంచి క ట్టు వేస్తూ చీర చిరుగును కుడుతూ అన్నది జానకమ్మ.**

ఈ చిరు కుట్టినా ఇంకో నాల్రోజుల్లో ఇంకో చోట చిరుగు పడు తుంది. తన జీవిత ప్రస్థానంలో ఎ ఉతుకులకు ఓర్చుకుని అరిగిపోయి చిరుగులు పెట్టిన ఆ చీరని జాగ్రత్తగా కుడుతూ దాని ఆ యుష్షుని పెంచుతూనే ఉంది జానకమ్మ.

''మాట్లాడవేరా నువ్వు చూసిం మావయ్య నేనా?'' అపనమ్మకంగా అంది జాన మ్మ మళ్లీ. స్వంత తోబుట్టువు ఊళ్లోకి వచ్చి న ఇంటికి రాకుండా వెళ్లడని ఆవిడ నమ్మకం.

''అబ్బబ్బా ఎన్నిసార్లు చెప్ప , నేను చూసింది మావయ్యనే. పక్కన జా వి కూడా ఉంది. ఇద్దరూ కార్లోంచి దిగి హో ల్లోకెళ్లడం నా కళ్లారా చూశాను. ఆస్తిపాస్తుల మనుషుల వేషభాషలనే కాదు, మనసులని కూ మార్చే స్తాయి. కార్లలో తిరిగే నీ తమ్ముడు న లాంటి వాళ్ల ఇంటికొస్తాడనుకోవడం పి భ్రమ'' అన్నాడు వశిష్ఠ.

''చిన్నతనంలోనే తల్లి పోతే ఈ చే ం లతో ఎత్తుకుని పెంచాను వాడిని. ఆ ం పనిమీద వచ్చుంటాడు. ఆ పనవ తే తప్పకుండా వస్తాడు వాడు'' నమ్మక గా అంది జానకమ్మ.

వశిష్ఠకి విసుగ్గా అనిపించింది ఆ ధోరణి. అసలు బజార్లో మావయ్య కనిపించి విషయం అమ్మకు చెప్పకుండా ఉండాల్సిం అనుకు న్నాడు.

''అయినా ఇప్పుడు మావయ్య ఏంటి, రాకపోతే ఏంటిట? మననేమైనా ఉ రిస్తాడా? తన కంపెనీలో మేనేజరు పోస్టు వ్వమంటే ముందర క్లర్కుగా చేరమన్నాడు, నల్లుడన్న అభిమానం కూడా లేకుండా?'' కోపంగా అన్నాడు వశిష్ఠ.

జానకమ్మ మాట్లాడలేదు. కానీ ఏ ఆలోచి స్తున్నట్టు ఆమె నుదుటి మీద గీతలు డ్డాయి.

★ ★ ★

సాయంత్రం నాలుగు గంటలైంది.

వశిష్ఠ మంచంమీద బద్ధకంగా పొర్లుతు న్నాడు.

జానకమ్మ బియ్యం ఏరుకుంటోం .

''ఎందుకమ్మా ఎప్పుడు చూసిన ఏదో ఒక పని చేస్తూనే ఉంటావు. కాసేపు రె తీసుకో రాదూ?'' అన్నాడు వశిష్ఠ.

''ఖాళీగా ఉంటే నాకు తోచదుర అన్నది జానకమ్మ.

అమ్మకి ఈ వయసులోనూ ఎ ఓపికో అనుకున్నాడు వశిష్ఠ.

ఇంటి ముందర కారాగింది. జానకమ్మ ఊహించినట్టే వచ్చాడు వాసుదేవరావు. తమ్ముడిని చూడగానే జానకమ్మ కళ్లు మెరిశాయి. వశిష్ఠ గబుక్కున లేచి దండెం మీదున్న చొక్కా తీసి వేసుకున్నాడు.

''బాగున్నావా అక్కా?'' తను తెచ్చిన పళ్లు, స్వీట్స్ జానకమ్మకి ఇస్తూ అన్నాడు వాసుదేవరావు.

''ఆ...ఆ... బాగానే ఉన్నాను. ఏమ్మా

# ఔన్నత్య

కోడలా నువ్వెలా ఉన్నావు?'' నవ్వుతూనే జాహ్నవిని పలకరించింది జానకమ్మ.

జాహ్నవి చిన్నగా నవ్వింది.

వశిష్ఠకి ఆశ్చర్యంగా ఉంది. తల్లి ముఖంలో అంతటి సంతోషాన్ని అతనెప్పుడూ చూడలేదు. జాహ్నవిని 'కోడలా' అని తన తల్లి చనువుగా సంబోధించటం ఆశ్చర్యమనిపించింది వశిష్ఠకి. అప్రయత్నంగా జాహ్నవి వంక చూశాడు. కంచి పట్టుచీర, పొడవైన జడ, జడ నిండా పువ్వులు. అచ్చమయిన తెలుగింటి ఆడపడుచులా లక్షణంగా ఉంది.

వాసుదేవరావు, జాహ్నవి కుర్చీల్లో కూర్చున్నారు. వాళ్లిద్దరూ దర్పంగా డబ్బున్న వాళ్లకుండే ఓ రకమైన నిర్లక్ష్యంతో కూర్చున్నట్టు అనిపించింది వశిష్ఠకి.

జానకమ్మ కాఫీలు కలుపుకొచ్చింది.

అలవాటు లేకపోవడం వల్ల కాబోలు కషాయం లాంటి ఆ కాఫీని మందు మింగినట్టు బలవంతంగా మింగుతున్నాడు వాసుదేవరావు. జాహ్నవి మాత్రం తనకి కాఫీ అలవాటు లేదంటూ తప్పించుకుంది.

''ఈరోజుకుండి రేపువెళ్లవచ్చులేరా తమ్ముడూ'' అంటోంది జానకమ్మ.

వాసుదేవరావు ఇబ్బందిగా చూశాడు. జాహ్నవి ముఖంలో భయం కొట్టొచ్చినట్టు కనిపించింది వశిష్ఠకి.

డన్‌లప్ పరుపులకీ, ఏసీ రూములకీ ... వాటు పడిన శరీరాన్ని ఈ ఇంట్లో నులక మం మీద పడుకోపెట్టడం కష్టమే. అమ్మ పిచ్చి వాళ్లు ఉండం అంటుంటే మొహమాటపడు న్నారనుకుంది. అయిష్టతకీ, మొహమాటా తేడా కనిపెట్టలేని అమాయకురాలు అను న్నాడు వశిష్ఠ.

''లేదక్కా రాత్రికల్లా ఇల్లు చేరుకోవాలి. మరదలుకి ఆరోగ్యం బాగాలేదు'' అన్నాడు వా దేవరావు.

''అయ్యో ఏమయింది?''

''కంప్లయింట్ ఒకటి కాదు, బీపీ, సుగరు, హార్టు ప్రాబ్లెమ్'' చెప్పుకుపోతున్నాడు మావయ్య.

''అయ్యో! ఇన్ని జబ్బులతో ఎలా పనిచేసుకుంటోంది''

''అందుకే అక్కా, కొద్ది రోజులపాటు నువ్వయినా సాయంగా ఉంటావేమోనని అడగడానికొచ్చాను'' చేతులు నలుపుకుంటూ అన్నాడు వాసుదేవరావు.

''నేనా?'' వశిష్ఠ వంక చూస్తూ అన్నది జానకమ్మ.

''అవునక్కా నీ సాయం కావాలి. బొత్తిగా పనిచేసుకోలేకపోతోంది. నౌకర్లని పెట్టుకోవచ్చునుకో. కానీ వంటా వార్పూ నౌకర్లచేత చేయిస్తే అది తినదు. ఎంతయినా పాత కాలం మనిషి కదా కాస్తంత మడీదడీ కావాలంటుంది''

ఇప్పటివరకూ మావయ్య తనింటికి వచ్చినందుకు ఆశ్చర్యపోతున్న వశిష్ఠకి ఇప్పుడు మావయ్య రాకలోని ఆంతర్యం అర్థమయింది. అయిష్టంగా ముఖం పెట్టి- ''అమ్మ రాదు మావయ్య. ఈ వయసులో అమ్మ కష్టపడలేదు'' అన్నాడు.

''ఈ మట్టి ఇంట్లో ఇక్కడ మాత్రం సుఖపడుతోందా''

మట్టి ఇల్లు అన్న మాట తమని వెక్కిరించడానికే అనిపించింది వశిష్ఠకి.

''మట్టి ఇల్లయినా ఇది అమ్మ స్వంత ఇల్లు. ఈ ఇంటికి యజమాని అమ్మ. మీది బంగ్లా అయినా అక్కడ అమ్మ స్థానం పనిమనిషికన్నా ఎక్కువ కాదు'' కోపంగా అన్నాడు వశిష్ఠ.

''అక్కా! నువ్వు నా తోబుట్టువు కాదా? అయినవాళ్లకి సాయం చేయడం నీ విధి. వెంటనే బయలుదేరు''

జానకమ్మ ఓ క్షణం నిలబడిపోయింది ఎటూ తేల్చుకోలేనట్టుగా. వశిష్ఠ విసురుగా లేచి వెళ్లిపోయాడు.

జానకమ్మ బట్టలు సర్దుకుంటోంది. తనని ఏమాత్రం విడిచి ఉండలేని అమ్మ మావయ్య పిల

వగానే తనకిష్టం లేకపోయినా అలా వెళ్లిపోవాలని నిర్ణయించుకోవటం వశిష్ఠ ఊహించని పరిణామం.

★ ★ ★

''ఏమోరా తమ్ముడూ వాడు దారికొస్తాడంటావా? నేను సీతో వచ్చేస్తుంటే పాపం వెర్రిముఖం వేసుక్కూర్చున్నాడు. ఆకలికి ఓర్చుకోలేడు. వేళకి తింటున్నాడో లేదో'' దిగులుగా అంది జానకమ్మ.

''అక్కా నువ్వేం భయపడకు. వశిష్ఠ దార్లో పడాలంటే ఇంతకంటే మార్గం లేదు. నువ్వు నీ పెన్షన్‌తో ఇల్లు గడుపుతూ వాడికి మూడు పూట్లా వండిపెట్టి చాకిరీ చేస్తున్నంత కాలం వాడు మారడు. కన్నబిడ్డ లంటే ఎవరికిష్టం ఉండదు? ఒక్కగానొక్క కొడుకంటూ గారం చేసి నెత్తికెక్కించుకున్నావు. డిగ్రీ పూర్తయి మూడేళ్లయింది. రోడ్లమీద బలాదూరు తిరగడం తప్ప వాడు సాధించిందేముందీ? వాడినిలాగే ఉంచితే ఇంకా సోమరిపోతులా తయారై నీకూ నాకే కాదు, దేశానికే భారమై కూర్చుంటాడ అందుకే కొన్నాళ్లు ఇక్కడే ఉండు, వాడికి కష్టం ఖం అర్థమవుతుంది'' అన్నాడు వాసుదేవరావు

''పాపం మంచి ఉద్యోగం రాకపో ఏం చేస్తాడురా వాడు మాత్రం. అయిన వా నువ్వు కూడా వాడు నీ దగ్గర ఉద్యోగం చేస్తాన రే పొమ్మన్నావట'' నిష్ఠూరంగా అన్నది జానక

వాసుదేవరావు చిన్నగా నవ్వాడు. ''మంచి ఉద్యోగమంటే ఏమిటే అసలు? ఏసీ రూంలో కాలక్షేపం చేస్తూ ఫైళ్ల మీద సంత ు పెట్టడమా? వాడు నా దగ్గరకి ఉద్యోగం కో ు వచ్చిన మాట నిజమే. కానీ వాడికి మేనేజరు స్టు కావాలిట. కష్టపడకూడదు కానీ డబ్బు కావాలి వాడికి. మనిషి అంచెలంచెలుగా ఎదగడ కి ప్రయత్నించాలి. ఒకేసారి అందలం ఎక్కాల ఆశపడకూడదు. పరుగు పందెంలో నెగ్గాలంటే ముందర అడుగులేయడం నేర్చుకోవాలి. నీ క కు ఆ సంగతి తెలుసుకోవాలి ముందు''



తల్లిని చూడడానికి వచ్చాడు వశిష్ఠ. తనూహించినట్టు తల్లి చిక్కి-శల్యమై ఇంట్లో బానిసలా కనిపించలేదు. కొద్దిగా ఒళ్లుచేసి రంగు వచ్చి ఆరోగ్యంగా కనిపించింది.

''ఇంకెన్నాళ్లుంటావు? ఇంటికి రా'' అన్నాడు వశిష్ఠ. అతడికి వండుకొని తినడం కష్టంగా వుంది. చేతిలో డబ్బులు కూడా అయిపోవచ్చాయి. తల్లికొచ్చే పెన్షను డబ్బులు కూడా మావయ్యే తీసుకుని తల్లికిస్తున్నందుకు వశిష్ఠకి కోపంగా వుంది.

''మీ అమ్మ ఇప్పుడే రాదు. ఇంకా అత్తయ్యకి నయమవలేదు'' అన్నాడు వాసుదేవరావు.

చిక్కి-శల్యమైన వశిష్ఠని చూసి జానకమ్మ హృదయం ద్రవించింది.

''నేను నీ పర్మిషన్ అడగలేదు. అమ్మా ఇదే ఆఖరి మాట, వస్తావా రావా?'' కోపంగా అన్నాడు వశిష్ఠ.

''కొడుగ్గా ఏం. సుఖపెడుతున్నావని వస్తుందోయ్ మీ అమ్మ. ఓ సంపాదనా లేదు పాడూ లేదు. ఇన్నేళ్లొచ్చినా ఇంకా అమ్మ పెన్షను మీదే ఆధారపడి బతకడానికి సిగ్గనిపించట్లేదూ. ముందు సంపాదించి బతకడం నేర్చుకో నీ కాళ్ల మీద నిలబడి. అప్పుడు వచ్చి అమ్మని తీసుకెళ్లు'' అన్నాడు వాసుదేవరావు.

వశిష్ఠ రోషంగా చూశాడు మావయ్య వంక.

మావయ్య తనని అన్నేసి మాటలంటున్నా అమ్మ తనని వెనకేసుకు రాలేదు. అంటే అమ్మ అభిప్రాయం కూడా అదేనా? మావయ్య మాటలు గుర్తొచ్చినప్పుడల్లా వీపుమీద కొరడాతో కొట్టినట్టు అనిపిస్తోంది వశిష్ఠకి. తనేమీ చేతగాని వాడనేగా మావయ్య అభిప్రాయం. మావయ్యకి బుద్ధొచ్చేలా తనేంటో నిరూపిస్తా. అప్పుడు నాలుగు మాటలూ మావయ

**ఆదుర్తి బాల**

ముఖాన్నే దులిపేసి అమ్మని తీసుకొస్తా.

కోపం, బాధ, అందులోంచి వచ్చిన పట్టుదలా... వశిష్ఠకి ఆకలి గుర్తు రావలేదు. ఏదయినా చేయాలి. ఏదో సాధించాలి. సాధించడంలో ఉన్న ఆనందం అనుభవించాలి.

నెసెసిటీ ఈజ్ ద మదర్ ఆఫ్ ఇన్వెన్షన్.

అవసరం మనిషికి ఆలోచన నేర్పుతుంది.

వశిష్ఠ సిగరెట్లు తాగడం మానేశాడు. సాయంత్రం నాలుగు రోడ్ల కూడలిలో నిలబడి ఫ్రెండ్స్‌తో పనికిరాని కాలక్షేపాలు మానేశాడు. ఆ టైంలో ఇంటింటికీ వెళ్లి ట్యూషన్లు చెప్పడం మొదలుపెట్టాడు. ఖాళీ టైంలో లైబ్రరీకెళ్లి పుస్తకాలు చదివి విజ్ఞానం పెంచుకున్నాడు. ఓ ప్రయివేటు కంపెనీలో చిన్న ఉద్యోగం సంపాదించాడు.

''అమ్మా... నేనొక చిరుద్యోగినయ్యాను. నిన్ను సుఖపెట్టగలను రామ్మా'' అమ్మని అభ్యర్థించాడు వశిష్ఠ.

జానకమ్మ పొంగిపోయింది. కొడుకు సుఖపెడతానన్నందుకు కాదు, ప్రయోజకుడైనందుకు!

''ఏమోయ్ అల్లుడూ'' మావయ్య నవ్వుతూ పలకరించాడు.

వశిష్ఠ ముఖం కోపంతో ఎరుపెక్కింది. ''నాకు సిగ్గూ, అభిమానం ఉన్నాయి. పట్టుదలా, తెలివీ ఉంది. ఓ ఉద్యోగం సంపాదించాను. కానీ ఇక్కడే ఇలాగే ఆగిపోతాననుకోకు. అంచెలంచెలుగా ఎదిగి ఏనాటికైనా నిన్ను మించిపోతాను చూడు'' వశిష్ఠ మాటల్లో ఆత్మవిశ్వాసం తొంగిచూసింది.

''నాకు తెలుసోయ్ అల్లుడూ నీ పట్టుదల. కాకపోతే సానపట్టకపోతే వజ్రమైనా మెరవదంటారు. అందుకే ఈ నాటకమంతా'' అన్నాడు వాసుదేవరావు, అభినందన పూర్వకంగా.

వశిష్ఠకి అంతా అయోమయంగా ఉంది.

''అవున్రా వశిష్ఠా! మీ అత్తయ్యకి వంట్లో బాగుండకపోవటం అనేది నన్ను ఇక్కడికి తీసుకురావడానికి మీ మావయ్య నీకు చెప్పిన సాకు మాత్రమే. నీ బాధ్యత నువ్వు తెలుసుకోడానికే మీ మావయ్య ఈ నాటకమాడాడు. అంతే కానీ నువ్వంటే కోపంతో కాదు. నువ్వనుకున్నట్టు నా తమ్ముడు స్వార్థపరుడూ, అహంభావీ కాదు'' నవ్వుతూ అంది జానకమ్మ.

''చూడు వశిష్ఠా నేనేదో డబ్బు మనిషిననీ నామీద నీకు దురభిప్రాయం ఉన్నదని నాకు తెలుసు. ఒక్క సంగతి మాత్రం గుర్తుపెట్టుకో, కష్టపడి సంపాదించి పైకొచ్చిన వాడెవడూ అహంభావి అవడు. అవినీతి, అక్రమార్జనతో, అడ్డదారుల్లో ధనవంతుడైనవాడే నడమంత్రపు సిరి చూసుకుని విర్రవీగుతాడు అర్థమైందా'' నవ్వుతూ చూశాడు వాసుదేవరావు.

కళ్లెదుట జరుగుతున్నదంతా కలో, నిజమో అన్న అయోమయంలో తల ఊపాడు వశిష్ఠ.

మళ్లీ వాసుదేవరావే చెప్పడం మొదలుపెట్టాడు-

''చూడు వశిష్ఠా! మనిషనే ప్రతివాడికీ లక్ష్యమనేది ఉండాలి. లక్ష్యం లేని జీవితం చుక్కాని లేని నావ లాంటిది. తెగిన గాలిపటం లాంటిది. నీ లక్ష్యం ఏమిటో నువ్వు గుర్తించడానికే నా ఈ ప్రయత్నమంతా. కానీ ఇవన్నీ నీతిపాఠాల్లా చెపితే తలకెక్కవు. బాధ్యత గుర్తు చేయాలంటే ముందు నీకు కోపం తెప్పించాలి.

అందుకు నిన్ను తిట్టి, హేళన చేసి దారికి తేవడం మార్గం కాదు. అందుకే నువ్విలా తయారవడానికి కారణమైన మీ అమ్మని నీ నుంచి దూరం చేశాను. అయినా నీలాంటి యువత నిరసంగా, బద్ధకస్తులుగా ఉంటే దేశమెలా బాగుపడుతుందోయ్?

నీలాంటి యువకులెందరో తమలోని నిద్రాణమైన శక్తిని గుర్తించలేకపోతున్నారు. 'శ్రమజీవికి జగమంతా లక్ష్మీనివాసం' అనే మాట వినే వుంటావు. శ్రమపడే వాడు ఎక్కడైనా రాణించగలడు.



ఈరోజు ఇంత సంపాదించిన నేను నా తొలి సంపాదన ఓ అటెండరు ఉద్యోగంతో ప్రారంభించానంటే నువ్వు నమ్మగలవా?'' అన్నాడు వాసుదేవరావు.

మావయ్య గొప్ప మనసు అర్థమయింది వశిష్ఠకి.

''ఏది ఏమయినా నిన్ను కష్టపెట్టినందుకు ప్రాయశ్చిత్తంగా మా జాహ్నవిని నీకిచ్చి పెళ్లి చేస్తాను. ఏమంటావ్?'' అన్నాడు వాసుదేవరావు.

వశిష్ఠ తలెత్తి చూశాడు.

తలుపు చాటు నుంచి సగం బయటికి కనిపిస్తున్న జాహ్నవి వెండి బొమ్మలా ఉంది.

వశిష్ఠ పెదవులపై చిరుదరహాసం మెరిసింది.

*

## తారకరత్న తొలిసినిమా

**ఒకేరోజు తొమ్మిది సినిమాల ప్రారంభోత్సవంతో సినీకెరీర్‌ని మొదలెట్టిన తారకరత్న తొలి చిత్రంగా వారి సొంత చిత్రం రిలీజ్ అవుతుందని అంతా అనుకుంటున్న నేపథ్యంలో ఇప్పుడు దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మించిన 'ఒకటో నెంబర్ కుర్రాడు' రిలీజ్ కావడానికి రెడీ అవుతోంది. అమధ్య రాఘవేంద్రరావే నిర్మించిన 'స్టూడెంట్ నెంబర్ వన్' సినిమా జూనియర్ ఎన్టీఆర్‌కి పేరు తీసుకొచ్చినట్టే, ఇప్పుడీ 'ఒకటో నెంబర్ కుర్రాడు' కూడా తారకరత్న కెరీర్‌కి మంచి బూస్ట్‌నివ్వచ్చునే టాక్ వినిపిస్తోంది ఇండస్ట్రీలో.**